నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 5 | ఏప్రిల్ 2024 | పేజీలు : 10




నయిమ్ నగర్ పెద్ద మోరీ కూల్చి వేస్తున్న సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ 2లో..



# పట్టు నిలిచేనా



బీఆర్ఎస్‌కు సవాల్‌గా మారిన వరంగల్, మానుకోట ఎంపి స్థానాలు

ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడంపై ఫోకస్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మ కంగా మారాయి. వరంగల్, మహబుబాబాద్ లోక సభ స్థానాలలో గెలుపు ఆ పార్టీకి ప్రతిష్టాత్మ కంగా మారింది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గెలుపు ఈజీ కాదన్న అభిప్రా యాలు వ్యక్తం అవుతున్నాయి.. అభ్యర్థి ఎంపిక విషయంలో తర్జన భర్జన పడ డం ఇందుకు నిదర్శనం. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి నైరా శ్యంలో ఉన్న బీఆర్ఎస్ కేడర్‌కు ఉప ముఖ్యమంత్రి, మిగతా 2లో..

## గోదావరి నది కరకట్ట స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


3లో



# నిట్‌లో నేటి నుండి స్ప్రింగ్ స్ప్రీ

దాదాపు 35 ఈవెంట్‌లకు ప్లాన్

పాల్గొనున్న సుమారు 10వేల మంది విద్యార్థులు




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ : వరంగల్ నిట్ లో నేటి నుండి నిర్వహించ నున్న స్ప్రింగ్ స్ప్రీ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. మూడు రోజులతో పాటు నిర్వహించే వేడుకల్లో సుమారు 35 ఈవెంట్‌లకు ప్లాన్ చేశారు. వేడుకల్లో సమారు 10 వేల మంది విద్యా ర్థులు పాల్గొంటారని భావిస్తున్నారు. ఏప్రిల్ 5 మధ్యాహ్నం 4 గంటలకు ఈవెం ట్ ను నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మిగతా 2లో..



## నిట్‌లో నేటి నుండి స్ప్రింగ్ స్ప్రీ




మొదటి పేజీ తరువాయి..

ప్రారంభిస్తారు. ఏప్రిల్ 5 మధ్యాహ్నం 4 గంటల తరువాత అన్సాలడ్వ, నుక్కడ్ నాటక్, యొక్క గాట్ టాలెంట్, ఫిల్మ్ ట్రెజర్ హంట్, ఫీల్మ్ క్విజ, కొరియా నైట్ కూచిపూడి నాట్యకళ, ఫుడ్ హంట్, ప్రోషోలు హరిచరణ్ చౌరస్తా బ్యాండ్, 6 వ తేదిన సోలో ఐడల్, డైరెక్టర్స్ కట్ ,ఫీల్మ్ క్విజ్, హంగర్ గేమ్స్, ఫోటో పజిల్ ప్రోషో నకాష్ అజీజ్, లోహర్ ది బ్లాక్స్మిత్స్, 7వ తేదిన జనరల్ క్విజ్, డైరెక్టర్ కట్, సిపిఆర్ రిలే ను ఏర్పాటు చేశారు.

## నయిమ్ నగర్ పెద్ద మోరీ కూల్చి వేస్తున్న సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



హనుమమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్: నయిమ్ నగర్ పెద్ద మోరీ శుక్రవారం (నేడు) కూల్చి వేసి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో మూడు నెలల పాటు ఆ రూట్‌లో రాకపోకలు బంద్ కానున్న నేపథ్యంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కరీంనగర్ నుండి.... కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు కేయూసి జంక్షన్ నుండి పెగడపల్లి డబ్బాల , పెద్దమ్మ గడ, ఆటోనగర్ మీదుగా వెళ్లాలని చెప్పారు. కరీంనగర్ నుండి వచ్చే ఆర్టిసి బస్సులు కేయూసి జంక్షన్ నుండి పెగడ పల్లి డబ్బాల పెద్దమ్మ గడ్డ , ములుగు రోడ్డు జంక్షన్ అమృత జంక్షన్, హనుమకొండ చౌరస్తా మీదుగా బస్టాండకు చేరుకోవాలన్నారు.

ఖమ్మం నుండి....ఖమ్మం నుండి కరీంనగర్ వైపు వెళ్లవలసిన భారీ వాహనాలు ఉరుసుగుట్ట , కడిపికొండ , మడికొండ ఓఆర్ఆర్ మీదిగా వెళ్లాలన్నారు. వరంగల్ , నర్సంపేట నుండి కరీంనగర్‌కు వరంగల్, నర్సంపేట వైపు నుండి కరీంనగర్ వైపు కు వెళ్లవలసిన భారీ వాహనాలు ఎంజిఎం ములుగు రోడ్డు జంక్షన్ , పెద్దమ్మగడ్డ , పెగడ పల్లి డబ్బాల, కేయూసి జంక్షన్ మీదుగా వెళ్లాలన్నారు.

### హనుమకొండ నుండి కరీంనగర్ కు వెళ్లే ఆర్టిసి బస్సులు

హనుమకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్లే ఆర్టిసి బస్సులు హనుమకొండ చౌరస్తా, అమృత జంక్షన్ , ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ , పెగడపల్లి డబ్బాలు , కేయూసి జంక్షన్ మీదుగా వెళ్లాలన్నారు. ప్రజలు ప్రయాణికులు అందరు ట్రాఫిక్ పోలీస్ సూచనలు పాటించి పైన తెలిపిన సరియగు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి పోలీసులకు సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# పట్టు నిలిచేనా

మొదటి పేజీ తరువాయి..

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి, బీఆర్ఎస్ అధినేత ప్రకటించిన ఎంపి అభ్యర్థి కడియం కావ్య ఇచ్చిన షాక్ నుండి తెరుకోలేక పోతున్నారు. మొదటగా మహ బూబాబాద్ ఎంపి స్థానానికి సిట్టింగ్ ఎంపి కవితను ప్రకటించారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్ఎస్ నుండి పోటీకి సిద్దం కాగా ఆయన చివరి నిమిషంలో బిజేపి లో చేరారు. బీజేపి అధిష్టానం ఆయనను బిజేపి ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ అధినేత కేసీర్ వరంగల్ ఎంపి స్థానానికి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య ను ప్రకటించారు. అయితే వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ వరంగల్ ఎంపి అభ్యర్థిగా కడియం కావ్య ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో బీఆర్ఎస్ ముఖ్య నేతలకు షాక్ కు గురి చేసింది. దీంతో వరంగల్ ఎంపి అభ్యర్థి పై ముఖ్య నేతల సమాలోచన లు చేస్తున్నారు. రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని నేతలు పేర్కొంటున్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే బీఆర్ఎస్ నుండి చాలా మంది స్థానిక ప్రజాప్రతినిదుల తో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం పార్టీని వీడారు. మాజీ ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు సైతం స్తబ్దగా ఉంటున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఏదైనా సమస్య ఉంటే చెప్పుకుందామంటే అందుబాటులో ఉండడం లేదనే కార్యకర్తలు పేర్కొంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మరి కొందరు నాయకులు పార్టీలో ఉండాలా వెళ్లాలా అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ చైర్మన్‌లు, పార్టీ ప్రతినిధులతో బీఆర్ఎస్ హవా కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయా స్థాయి నాయకులు ముఖం చాటేస్తున్నారని కార్యకర్తలు వాపోతున్నారు. మరి కొందరు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారన్న ప్రచారం కొనసాగుతుంది. ఉమ్మడి జిల్లాలో కేడర్‌కు దిశా నిర్దేశం చేసే నాయకత్వం కల్పించడం లేదని నేతలే పేర్కొంటున్నారు. దీంతో బీఆర్ఎస్ ఏం జరుగబోతుందన్న అనుమానులు వ్యక్తం అవుతుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యే ఉండగా కాంగ్రెస్ కు ఒక ఎమ్మెల్యే నే ఉండే వారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 10 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా తాజాగా కడయం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి బలం 11 కు చేరుకుంది. బీఆర్ఎస్ కు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక్కరే మిగిలారు. దీంతో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఈజీ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ లో స్తబ్దత నెలకొంది. పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడి , అభ్యర్థి ని ఖరారు చేసి పార్టీ శ్రేణులను ఎన్నికల కు సన్నద్ధం చేయడంపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పెట్టి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై చ ర్చలు జరుపుతున్నట్లు పార్టీ నేతలు పే ర్కొంటున్నారు. అయితే మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సిట్టింగ్ ఎంపి స్థానాలలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేయడం కష్టమని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ అధిష్టానంఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం పై ఫోకస్ పెట్టింది.

## మంత్రి కొండ సురేఖ పై కేటీఆర్ వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సోమిడి అంజన్ రావు



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ : అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పై కేటిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సోమిడి అంజన్ రావు అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల వేదిక,తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజన్ రావు మాట్లాడుతూ బీసీ మహిళా మంత్రి అయినా కొండా సురేఖను ఉద్దేశించి కేటీఆర్ తాటతీస్తా అని మాట్లాడం సరికాదని వెంటనే బహిరంగంగా ఆయన మంత్రి కొండ సురేఖకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అధికారం కోల్పోయి చెల్లి లిక్కర్ స్కామ్ లో ఇరుక్కొని జైల్లో ఊచలు లెక్కబెడుతుంది మీరు మీ మంత్రులు ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకెళ్లబోతున్నారు అయినా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరి కాదు అన్నారు. అధికారాన్ని కోల్పోయి ఫ్రస్టేషన్లో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావు కొండ సురేఖ రాజకీయ అనుభవం అంత లేదు నీ వయసు బీసీ మహిళా అని చూడకుండా అగ్రకుల అహంకార ధోరణితో మాట్లాడుతున్నావు ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని, మాట్లాడే భాష మార్చుకొని మాట్లాడాలి కేటీఆర్ లేకపోతే రానున్న రోజుల్లో మరింత ప్రజా ఆగ్రహం లోనవుతారు ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రాజు యాదవ్,బీసీ యువత రాష్ట్ర అధ్యక్షులు గోదాసి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# 43 కేజీల ఎండు గంజాయి స్వాధీనం



పరకాల, ఏప్రిల్ 04, సూర్య న్యూస్ : బొంబాయికి తరలిస్తున్న 43 కిలోల ఎండు గంజాయి ని స్వాధీనం చేసుకొని గంజాయి తరలిస్తున్న వారిని అరెస్ట్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నేర నియంత్రణలో భాగంగా డిఓఈ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అ సిస్టెంట్ కమిషనర్ ఆర్, నాగేందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్, వ రంగల్ ఎన్ఫోర్స్ మెంట్, పరకాల ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం గూడెపాడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. కారులో తరలిస్తున్న 43 కేజిల ఎండు గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పా రు. ఆంధ్ర ఒరిస్సా నుండి వరంగల్ మీదుగా బొంబాయి కి ఎండు గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు 10. 75 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. గంజాయి తరలిస్తున్న వారిని అరెస్ట్ చేసి రవాణాకు వాడిన కారు , మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ, నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, ఎస్సులు రజిత రెడ్డి, శివ కృష్ణ, సులోచన , సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి నది కరకట్ట స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఏటూరునాగారం. ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ సూర్య: గోదావరి నది కరకట్ట స్థలాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.గురువారం గోదావరి నది పరివాహక ముంపు ప్రాంతాలలో కరకట్ట నిర్మాణం కోసం ఏటూరు నాగారం మండలం రాంనగర్, కోయ గూడెం , రామన్నగూడెం ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. రాంనగర్ ప్రాంతం లో 102 ఎకరాల స్థలాన్ని 6 కిలోమీటర్ల కరకట్ట నిర్మాణం కోసం 2022 లో సర్వే పూర్తి అయ్యిందని, మంగపేట మండలం లో పొదమనూర్ ముంపు ప్రాంతాలకు 2.5 కిలోమీటర్ల నూతన కరకట్ట నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సర్వే 2022 లో పూర్తి అయిన వివరాలు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం కలెక్టర్ ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట గ్రామం లో మిరప తోటలను సందర్శించారు. ఈ సందర్భం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలానుగుణంగా పంట మార్పిడి చేయాలని సూచించారు. రైతులకు లాబదాయకమైన పంటాలపై అవగాహన మరియు నాణ్యమైన విత్తనాల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్, ఎస్ ఈ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ



అధికారి విజయ్ చందర్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వేణు, జేఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం



### అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లకు అవగాహన

వరంగల్ టౌన్ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య) లోక్ సభ ఎన్నికల నేపద్యం లో ప్రజల్లో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత పై స్వీప్ -2024 (సిస్ట మాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హల్ లో జరిగింది.ఈ సందర్భం గా అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో బల్దియా కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మాట్లాడుతూ ఓటు మన భవిత వ్యాన్ని నిర్ణయిస్తుందని,ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటేనని, ఓటు వినియోగాన్ని సామాజిక బాధ్యతగా భావించి ఓటు వేయాలని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని,క్షేత్ర స్థాయి లో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లు ప్రజలను చైతన్య పరిచి ఓటు హక్కు ప్రయోజనాలను వివరించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు.ఈ సందర్భం గా ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజయ్య డి ఎం సి రజిత రాణి టి ఎం సి రమేష్ డి ఈ లు శివానంద్ ఏ ఈ లు హరికుమార్ విజయ లక్ష్మి శ్రీకాంత్ మేనక వెంకటేశ్వర్లు రామన్న తో పాటు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా అమ్ముతున్న మద్యం పట్టివేత

పర్వతగిరి( మార్చి 4 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని ధూప తండాలో కిరాణం షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్న టువంటి బానోతు దయాకర్ పై కేసు నమోదు చేసినట్లు పర్వతగిరి ఎస్ఐ వెంకన్న తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం గత కొంత కాలం నుండి ఎలాంటి ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మధ్యాన్ని అమ్ముతున్నట్లు వచ్చిన ప్రకారం వెళ్లి మద్యం సీసాలను పట్టుకొని కేసును నమోదు చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి మోసపోవద్దు

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మరిపెడ ఏటీఎం రాములు



మరిపెడ, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ (సూర్య): దళారులను నమ్మి మోసపోకుండా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని మరిపెడ ఏపిఎం రాములు రైతులకు సూచించారు. మరిపెడ మండలం వీరారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో సహజ గ్రామ మహిళా సంఘం ఏర్పాటు చేసుకున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు వరి ధాన్యం కొనుగోలు తూకంలో పాత పద్ధతులను అవలంబిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. అలాంటి దళారువేపాలను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకోవాలని రైతులను కోరారు. ఇందుకు మద్దతు ధరగా ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ .2183 చొప్పున రైతుల వద్ద వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ రుక్మిణి, సీఏ గాజుల రాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు సోమలక్ష్మి, కార్యదర్శి ఎల్లమ్మ, నాగమణి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జడ్పీటీసీ ఆర్థిక సాయం



చిట్యాల, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్: మండలంలోని జడల్ పేట శివారు గాంధీ కు చెందిన బొట్ల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని జెడ్పిటిసి గొర్రె సాగర్ గురువారం పరామర్శించి వెయ్యి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బొమ్మనపల్లి సమ్మిరెడ్డి, నల్ల దేవేందర్ రెడ్డి, బయగాని గణపతి, మెరుగు సారంగపాణి, రత్న మొగిలి, మడికొండ రవి, బొనగిరి సదయ్య లు ఉన్నారు.

## శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: హనుమకొండ బాలసముద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను హనుమకొండ డిఎంహెచ్ఓ సాంబశివరావు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ చైర్మన్ డాక్టర్ పి. కుమార్ స్వామి మాట్లాడుతూ తక్కువ ధరలో నాణ్యమైన వైద్యం ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో కాకతీయ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం డయాలసిస్ పేషెంట్లకు ఉచిత ఓపి చూడడంతో పాటు సగం ధరకే వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. హాస్పటల్లో కిడ్నీ సమస్యలు, డయాలసిస్ పేషెంట్లకు వైద్యంతో పాటు జనరల్ మెడిసిన్ లోని క్రిటికల్ కేసులకు సైతం వైద్యం అందిస్తామని తెలిపారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా యాజమాన్యం డాక్టర్ పి. కుమారస్వామి, డాక్టర్ స్వాతికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఖాళి ప్రసాద్, డాక్టర్ వెంకటరమణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి సాఫ్ట్బాల్‌లో బంగారు పతకం సాధించిన ప్రవంతిని అభినందించిన డిఈఓ అబ్దుల్ హై



వేలేరు ఏప్రిల్ 04 సూర్య న్యూస్ : జాతీయస్థాయి సాఫ్ట్బాల్ క్రీడలో బంగారు పతకం సాధించిన విద్యార్థిని ప్రవంతిని హనుమకొండ జిల్లా డీఈవో అబ్దుల్ హై అభినందించారు. వేలేరు మండలంలోని కేజీబీవీ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రవంతి గత నెల 29 నుంచి ఈనెల 1వ. తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు తరపున పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించిన ప్రవంతిని గురువారం ఘనంగా సన్మానించి, పీఈటి కిరణ్మయి మరియు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ప్రవంతిని పాఠశాల సిబ్బందిని హనుమకొండ జిల్లా డీఈవో అబ్దుల్ హై మరియు జిఇసిఓ సునీత మరియు హనుమకొండ జిల్లా సాఫ్ట్బాల్ సెక్రెటరీ తాబేటి రాజేందర్ అభినందించారు.

## ఉపాధి పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో



చిట్యాల, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్: మండల కేంద్రంతో పాటు, చల్లగరిగ పంచాయతిలలో ఉపాధి హామీ పథకంలో చెరువులలో జరుగుతున్న పనులను గురువారం జడ్పీ సీఈవో విజయలక్ష్మి పరిశీలించారు. మామిడి కుంట, ఊర చెరువు, ఫిష్ బ్రీడింగ్ పాండ్స్ పని చేస్తున్న కూలీలతో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం పనికి వచ్చి కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హలీం టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు ఉన్నారు.

# సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి



మహబూబాబాద్ ప్రతినిధి మేజర్ న్యూస్(సూర్య): సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు ఈ నెల 5వ తేదీ ఉదయం 11 గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను ఏప్రిల్ 10,24 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల10వ తేదీన రెన్యువల్స్ కు, అదేవిధంగా కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందడానికి 24వ తేదీన స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. సదరం క్యాంపు లో రెన్యువల్ కోసం 150, కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందుటకు 150 మొత్తంగా 300 స్లాట్లు అందుబాటులో ఉంటాయన్నారు.కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందవలసినవారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ లో చార్జి క్రింద 35 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్‌పి పార్టీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనిక

### ఆహ్వానించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ టౌన్, ఏప్రిల్ 4, సూర్య న్యూస్: వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కీర్తి నగర్ కు చెందిన పోతునూరి మౌనిక తో పాటు సుమారు 50 మందికి పైగా మహిళలు స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రేవూరి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ కి చెందిన పరకాల అసెంబ్లీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనిక ఆధ్వర్యంలో 16వ డివిజన్ కు చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో మహిళలను కించపరుస్తూ, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, వాళ్లకు నచ్చిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల వ్యవదిలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఒంటెద్దు పోకడలు నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి చాలా కొమరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ16వ డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్,హుజూర్ పాషా, సుధాకర్, సారయ్య, రుద్ర ప్రసాద్, కృష్ణంరాజు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



# తుక్కుగూడ సభను జయప్రదం చేయండి:ఐత ప్రకాష్ రెడ్డి



కాటారం, ఏప్రిల్ 4, మేజర్ సూర్య న్యూస్: హైదరాబాద్ తుక్కుగూడలో ఈనెల 6న జరిగే జన జాతర కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులతో పాటు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ,సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు మేనిఫెస్టో హామీలను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనతో, పిలుపుతో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కోరారు .

జన జాతరలో 'పాంచ్ న్యాయ్' ఎన్నికల మేనిఫెస్టో హామీలను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ఎంపీపీ పంత కాని సమ్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘురాం ,కటకం అశోక్,ఓం సింగ్, అరుణ్ ఖాన్ , లడ్డు ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు కల్పించండి



### హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్‌లతో సమావేశం

వరంగల్ టౌన్ ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అభిప్రాయపడ్డారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో హన్మకొండ జిల్లా పరిధి కి చెందిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్ లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ట్రైనీ కలెక్టర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా డిప్యూటీ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా సౌకర్యాల కల్పనకు చైర్ పర్సన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రాధాన్యత క్రమంలో పాఠశాలల్లో సమస్యల పరిష్కారం జరగాలని, మే మాసాంతానికి టాయిలెట్ లు,త్రాగు నీరు,ఎలక్ట్రికల్ వంటి సౌకర్యాలు పూర్తి చేయాలని, ఉచితం గా ఏకరూప దుస్తుల అందజేత కోసం విద్యార్థుల కొలతలు తీసుకొని సిద్ధం గా ఉండేలా చూడాలని,పాఠశాలలు పరిశుభ్రం గా ఉండేలా చూడాలని,అవసరం మేరకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని, బాలికలకు మరుగుదొడ్ల ఏర్పాటు,తరగతి గదులలో ప్రాథమిక సౌకర్యాల కల్పన ప్రధాన అంశాలుగా భావించి ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా బి సి వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి ఈ ఈ రాజయ్య డి ఎం సి రజిత రాణి సెక్టార్ అధికారి రాధ ఎం ఈ ఓ రామ్ కిషన్ రాజు టి ఎం సి రమేష్ డి ఈ లు శివానంద్ ఆజ్మీరా శ్రీకాంత్ ఏ ఈ లు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## వీల్ చైర్ పంపిణీ



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: సూర్యములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలో వీరభద్రారం గ్రామం లోని అంగవైకల్యం తో బాధపడుతున్న చిన్నారులకు చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ దాతలు మద్దాల వినోద్ కుమార్ లక్ష్మి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ కుటుంబ సభ్యుల ద్వారా రెండు వీల్ చైర్స్ సాయం సందీప్ కుమార్తె తనూజ , ఐలాల శివ కుమార్తె మెర్సి ఇద్దరికీ వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనోనా, వెంకటాపురం మండలం సిడిపిఓ శిరీష, ఏసిడిపిఓ ముత్తమ్మ, సూపర్వైజర్ చంద్రకళ, ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ చిట్టెం వంశీకృష్ణ సాయి మెస్ ప్రొప్రైటర్ రంజిత్ కుమార్ రాము వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం బిజెపి మండల అధ్యక్షుడుగా నియమితులైన రాసాల నరేష్ యాదవ్

### పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులను

### బిజెపి పార్టీ ఎప్పటికి వదులుకోదు

### జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు



బయ్యారం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బయ్యారం మండల నూతన అధ్యక్షులుగా రాసాల నరేష్ యాదవ్ ని నియమించారు. ఈ సందర్భంగా వారికి నియమక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ కోసం నాటి నుంచి నేటి వరకు బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేసిన నాయకులను ఖచ్చితంగా పార్టీ గుర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం మరియు రానున్న పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షలు తమపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ,తమ వంతుగా పార్టీ కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలి

### బిఆర్ఎస్ యూత్ నాయకులు భూక్య దయానాయక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఎండాకాలంలో అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని బిఆర్ఎస్ యూత్ నాయకులు భూక్య దయానాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన రోజురోజుకు ఎండలు తీవ్రతరమవుతున్నాయన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ముఖ్యమైన సూచనలు పాటించాలన్నారు. అత్యవసరం అయితేనే బయటకి వెళ్ళాలనిబయటికి వెళ్ళేటప్పుడు తలపై కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. ఎండలో నుంచి వచ్చాక నీరు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్లూకోస్, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలన్నారు.తేనె వంటి తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలనిబాగా ఎండలు ఉన్నప్పుడు శారీరక శ్రమను పెంచే పనులు చెయ్యకూడదన్నారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురై ఏమైనా సమస్యలు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

## పాత ముగ్ధుంపురంలో చలివేంద్రం ప్రారంభం




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బస్టాండ్ లో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ శంషోద్దీన్ తెలిపారు. ఈ చలివేంద్రాన్ని వేసవిలో ప్రజలు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ కల్వచర్ల సాంబయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నాంపెల్లి కుమార్, ఫీల్ అసిస్టెంట్ సుంకరి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు

పర్వతగిరి (మార్చి 4) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల పరిధిలోని గోరుగుట్ట తండా లో బానోత్ అశ్విని - గణేష్ ల మరియు శ్రీనగర్ ఎం.ఎస్ గార్డెన్స్ లో బెల్లం ప్రశాంత్ - ఐశ్వర్య ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్నింటి అనిల్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ మండల ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీరాముని కళ్యాణ తలంబ్రాలు

### స్థానిక ఆర్టీసీ డిపో కార్గోలో బుక్ చేసుకోండి : మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే చేర్చేందుకు టిఎస్ ఆర్టీసి చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే నర్సంపేట బస్టాండ్ కార్గో బుకింగ్ కౌంటర్ లో రూ.151 లు చెల్లించి బుక్ చేసుకుంటే వారి ఇంటి వద్దనే తలంబ్రాలు అందించే అవకాశాన్ని - కల్పించినట్లు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. ఈ అవకాశం ఈనెల 18వ తేదీ వరకు ఉందని, ఎంతో పవిత్రమైన ఈ కళ్యాణ తలంబ్రాలను కోరుకునే భక్తులు నర్సంపేట, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ క్ర. నరేందర్ - 9154298763 మరియు కార్గో ఆఫీస్ నెంబర్ 8886117150, 8096410507, 9966293957 0 సంప్రదించి కళ్యాణ తలంబ్రాలను బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.

## బాలుడిని తల్లి తండ్రులకు అప్పగించిన పోలీసులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అదృశ్యమైన విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ హాస్టల్ లో ఉండి చదవడం ఇష్టం లేక బోడ గణేష్ అనే విద్యార్థి ఈనెల 1వ తేదీన సాయంత్రం హాస్టల్ నుండి తప్పించుకొని వెళ్ళిపోయాడు.బస్ స్టాండ్ లలో ఉంటూ హైదరాబాద్ లో తన తల్లి తండ్రులు పని చేసే చోటుకి వెళ్ళామనుకున్నాడు. బస్ స్టాండ్ లలో ఉన్న సిసి కెమెరాల ఆధారంగా విద్యార్థి ఆచూకి కనుక్కొని తల్లిదండ్రులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి



నల్లబెల్లి మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన గుండెకారి హైమావతి - శంకర్ రావుల కూతురు వైష్ణవి నవోదయ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ నేపథ్యంలో కాకతీయ బ్రిలియంట్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ కమలాకర్ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే పట్టుదలతో చదవడం అలవాటు చేసుకోవాలని,ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని దానికి అనుగుణంగా శ్రమించాలన్నారు. రోజూ చదవడం, రాయడం, పునశ్చరణ చేసుకోవడం అలవాటుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని వైష్ణవి ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పోనుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ గాదె రణధీర్ రెడ్డి, ఎండీ అంకుష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ మహిళా కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మీ



రఘునాథపల్లి ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ సూర్య:-జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శిగా రఘునాథపల్లి మండల కేంద్రా నికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పోరెడ్డి లక్ష్మి ని నియ మిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుడతానని ఆమె వివరించారు ఈనెల 6న తుక్కుగూడ లో జరిగే బహిరంగ సభను ఇందిరా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, జిల్లా, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావ్య గెలుపు కోసం మహిళలు నడుం బిగించాలని ఆమె కోరారు.

## వాహన తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని పెట్రోల్ బంక్ సాయిబాబా టెంపుల్ స్థానిక ఏ ఎస్ ఐ రామచంద్ర ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డబ్బు, మద్యం, నిషేధిత వస్తువులు, తరలించకుండా ముందు జాగ్రత్తల్లో భాగంగా తనిఖీలను చేపట్టినట్లు ఏఎస్ఐతెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. వీరితోపాటు కానిస్టేబుల్ శ్రీకాంత్ సిఆర్పిఎఫ్ పార్టీ పోలీసులుఉన్నాయి

# పలువురికి మార్గదర్శకుడు ఓదేలు




### పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ

### ఘనంగా ఓదెలు ఉద్యోగ విరమణ అభినందన సభ

కేసముద్రం,ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ (సూర్య): వృత్తినిబద్ధతతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు వేల్పుల ఓదెలు పలువురికి మార్గదర్శకుడు అని పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. కేసముద్రం మండలంలోని బోడగుట్ట తండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహించిన వేల్పుల ఓదేలు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం డివి రమణ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ...ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమని అన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా ఉపాధ్యాయుడు ఓదెలు పిల్లలు, తల్లిదండ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగా వేల్పుల ఓదెలు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపాక యాకయ్య,గుగులోత్ హల్య నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్, పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు బీరం జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్,రౌతు లక్ష్మీనారాయణ,పత్తి వీరస్వామి,వట్నాల సత్యనారాయణ, పారుపల్లి ఉమేశ్వర్ వొడపల్లి లక్ష్మణ్, భాస్కర్ సురేష్ నాయుడు, సురేష్ ప్రవీణ్,రాగి సోమ నరసయ్య చారి, శ్రీశైలం, చిలుక నాగయ్య,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు




మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్4, మేజర్ న్యూస్(సూర్య): ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఎండ తీవ్రతకు అపస్మారక స్థితిలో వెళ్లినా వైద్య సేవలు అందించడానికి 108 వాహనమును ఉపయోగించు కోవాలని అదేవిధంగా హెల్ప్ లైన్ సెంటర్ ఫోన్ నెంబర్ :96766 21992, 24 గంటలు అందుబాటు లో ఉండునని, దీన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.అదే విధంగా గురువారం ఆయుష్మన్ ఆరోగ్య మందిర్ ని కూడా విజిట్ చేసి అన్ని రికార్డులు పరిశీలించి వారికి తగు సూచనలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డిపిఓ రుక్మొద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, డిడిఎం రాజకుమార్, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యగిరి దేవాలయంలో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు



శాయంపేట, ఏప్రిల్ 04, సూర్య న్యూస్ : శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్య గిరి స్వామి దేవాలయాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి దర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు.

## ప్రేరణ కార్యక్రమంపై శిక్షణ




మంగపేట, ఏప్రిల్ 4, సూర్య(మేజర్ న్యూస్): రాజుపేట ఉన్నత పాఠశాల పి ఎం శ్రీ ప్రధానమంత్రి వికసిత్ పాఠశాల కేంద్ర ప్రభుత్వ ఆమోదిత కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించినట్టు ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రావుల భాస్కరరావు తెలిపారు. దీనిలో భాగంగా నేను నా దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో శక్తిని బాధ్యతగల పౌరునిగా విద్యార్థులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. కథలు రచనలు వ్యాసరచన పోటీలు విద్యార్థులకు సర్వతో మూక అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. భారతదేశంలో గ్రామీణ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రపంచ స్థాయి విద్యను అందించాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి విద్యార్థులు తమకు తాము ప్రేరేపించుకొనుటకు తపనతో సృజనాత్మక శక్తితో ముందుకు వెళ్లాలని అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని ప్రపంచ స్థాయి పౌరులతో పోటీ పడాలని తెలిపారు. కార్యక్రమంలో గైడ్ టీచర్లుగా పాయం వీరనారాయణ, ఎస్ జమున మరియు బానోత్ బాలాజీ, రాజ్యలక్ష్మి, పఠాన్ అస్మా, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ రివారడ్స్ పాయింట్స్ వచ్చాయని మోసపోకండి అప్రమత్తంగా ఉండాలి

### మందల రాజు. సి.ఐ.



ఏటూరునాగారం ఏప్రిల్ 4. మేజర్ న్యూస్ సూర్య: వాట్సాప్ గ్రూపులలో ఎస్బిఐ రివారడ్స్ పాయింట్స్ పేరు మీద వచ్చే మెసేజ్ ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏటూరు నాగారం సిఐ మందల రాజు అన్నారు .స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా పేరు మీద.. మీ గ్రూప్ లో ఆడ్ అవుతారు.. మీ గ్రూప్ ప్రొఫైల్ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా గా మారుస్తారని .. మీకు ఎస్బిఐ రివారడ్స్ పాయింట్స్.. వచ్చాయని.. క్రింద పేర్కొన్న ఏపీకే ఫైల్ డౌన్లోడ్ చేసుకుంటే..10000/- వస్తాయని మెసేజ్ వస్తుంది...దయచేసి ఎట్టి పరిస్థితి లో ఆ .. ఏపీకే ఫైల్ డౌన్లోడ్ చేయవద్దు... చేసావా..మీ మొబైల్.. సైబర్ దొంగ చేతికి వెళుతుంది.. మీ మొబైల్ హ్యాక్ అవుతుంది... మీ డబ్బులు.. క్షణాల్లో మాయం అవుతాయి మూడు రోజుల క్రితమే కన్నాయిగూడెం మండలంలో ఒకరు డబ్బులు పోగొట్టుకున్నారు. జాగ్రత్త అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ మందల రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటింగ్ శాతం పెంచుటకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి



### దివ్యాంగులు హోమ్ ఓటింగ్ కి దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్4, మేజర్ న్యూస్ (సూర్య): ఓటింగ్ శాతం పెంచుటకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్వీఫ్ యాక్టివిటీస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ శాతం పెంచుటకు భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్ కమిటీ ద్వారా జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర విద్యాసంస్థలలో ప్రత్యేక ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు ,సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు.ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో ఓటు నమోదు, ఓటు వినియోగం పై అవగాహన కల్పించాలని, ప్రధాన కూడల్లో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, ప్రచార రథాలు, స్వయం సహాయక బృందాలతో సమావేశాలు, సెల్ఫీ పాయింట్స్, స్థానిక కళాకారులచే ప్రదర్శనలు, నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో దివ్యాంగులు వయో వృద్ధులు, సీనియర్ సిటిజన్స్ 85 సంవత్సరాలు పైబడిన తదితరులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హోం ఓటింగ్ కోసం మండల తహసిల్దార్ కార్యాలయాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, మండల అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో ఫామ్ 12 డి, లభిస్తుందని దాని ద్వారా హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

అట్టి దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది వచ్చి మీ ఓటు వేయుటకు ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. కావున జిల్లాలోని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు,ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఉప ఎన్నికల అధికారి డేవిడ్, స్విప్ నోడల్ అధికారి జి. మారియన్న, ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ .శ్రీధర్, ఎన్ వై కే కోఆర్డినేటర్ చింతల అన్వేష్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పవన్ కుమార్,డిపిఆర్ ఓ రాజేంద్రప్రసాద్, పురుషోత్తం, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మజీదే రెహమాన్య బుధవారం రాత్రి ఏ టు జెడ్ మెడికల్ స్టోర్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మూడ్ శ్రీ కుమార్ చౌహన్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకుమార్ మాట్లాడుతూ మత సామ్రాస్యానికి ప్రతికగా రంజాన్ నెలలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మండుటెండల్లోను కఠోర ఉపవాస దీక్షను పాటిస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.మాసం ముగిసిన అనంతరం వచ్చే ఈద్ ఉల్ ఫితర్ పండుగను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫ్ ,సాజిద్ సాబ్, సయ్యద్ సర్వర్, సయ్యద్ లతీఫ్ ,యాకుబ్ పాషా, జాకీర్,గని ,అవెజ్ ,అఫ్రోజ్, ఆఫ్రిద్, డా పాషా ,అప్సర జావేద్ ఖాన్, గౌస్ పాల్గొన్నారు



## నీటి సమస్యలు రాకూడదు

### సిబ్బందికి సూచించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): వేసవికాలం సమీపిస్తున్నందున పట్టణ ప్రజలకు నీటి సమస్యలు రాకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ హెచ్చరించారు.గురువారం పట్టణం లోని శాంతినగర్ వాటర్ ట్యాంక్ పరిదిలో గల వార్డులలో నీటి సరఫరా పై ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే 21,23 వార్డులలో పారిశుధ్య నిర్వాహణను పరిశీలించారు.నీటి సమస్య పైన పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నల్లా కనెక్షన్స్ ద్వారా వచ్చు వాటర్ రోజు తప్పి రోజు వస్తుందా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏదైనా నీటి సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతిరోజు నీళ్లు వచ్చే విధంగా ఇంజనీరింగ్ ఎఇ, వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇన్చార్జిలను, లైన్మెన్ లకు ఆదేశాలు జారీ చేశారు. 21, 23 వార్డుల లో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను వార్డ్ ఆఫీసర్లకు మెమోలు జారీ చేశారు.ఈ నెలలో ఇంటి పన్నులు కట్టండి రాయితీ పొందండి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏప్రిల్ 1 నుండి 30 లోపు ఇంటి పన్ను చెల్లించిన వారికి 5% రాయితీ కల్పించడ జరుగుతుందని,కావున సద్వినియోగం చేసుకోని మీ యొక్క ఇంటి పన్ను చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధిలో తోడ్పడగలరని ఒక ప్రకటన లో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ పట్టణ ప్రజలను కోరారు.


# ఉపాధి హామీ పనిలో కనీస వసతులు కరువు



## సిపిఎం కార్యదర్శి చిన్న

మంగపేట, ఏప్రిల్ 4, సూర్య(మేజర్ న్యూస్):మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం మండల కార్యదర్శి జాగటి చిన్న అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉపాధి హామీ పనిని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పని ప్రాంతంలో ఎండ నుండి ఉపశమనం పొందేందుకుగాను టెంట్లు తాగేందుకు నీటి వసతి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేవని అన్నారు. కూలీలకు విధిగా వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన మండల స్థాయి అధికారులు లెక్కచేయడం లేదని ఆయన అన్నారు వెంటనే అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు జే వెంకన్న,ఏ సుమన్,ఎల్ నరసింహారావు,సిహెచ్ నరేష్, డి వెంకన్న తదితర కూలీలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, ఏప్రిల్ 4 , మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో గురువారం నిర్వహించిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బైరు వినోద, రాజకుమార్ దంపతుల కూతురు పల్లవి వివాహానికి, స్థానిక లక్ష్మి సాయి గార్డెన్ లో సింగిరెడ్డి లక్ష్మీ నగేష్ దంపతుల కూతురు ప్రవళిక వివాహానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులు పల్లవి,నరేష్ లను, ప్రవళిక, నాగరాజులకు నూతన వస్త్రములను బహుకరించి, ఆయా నూతన వధూవరులు నిండు నూరేళ్ల చల్లంగా జీవించాలని ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, వాంకుడోత్ రాజా, వీరేందర్, కొండేటి కళాధర్,శీలం మహేష్, ఓలం శ్రీనివాస్, కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, అడప సత్యనారాయణ, యాస వెంకట్ రెడ్డి, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కంఠమహేశ్వరుడి ప్రతిష్ట

### క్రతువుకు హాజరైన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురామంభాదేవీల ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి ఉన్నారు. వారికి ఆలయ నిర్వహణ కమిటీ రాంపెల్లి వీరాంజి,పెద్ద గౌడ్ నాగన్న,ఉపేందర్, రాంపెల్లి రవి,దోమల అశోక్, శ్రావణ్, మధుసూదన్ ప్రత్యేక ఆహ్వానం పలికారు.

## విలేకరుల మంటూ బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు

రాయపర్తి ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్ సూర్య): విలేకరుల మంటూ పాఠశాలకు లేటుగా వచ్చిన ఉపాధ్యాయులను బెదిరించిన ఇద్దరు విలేకరులపై కేసు నమోదు అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే మండలంలోని కొలన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈనెల ఒకటో తేదీన 15 నిమిషాలు ఆలస్యంగా పాఠశాలకు చేరుకున్నారు ఇది గమనించిన ఇద్దరు వ్యక్తులు మేం విలేకరులమంటూ మాకు డబ్బులు ఇవ్వాల్సిందేనని సదరు ఉపాధ్యాయులను వేధించినట్లు తెలిసింది దీంతో వారి వేధింపులు తాగలేక సదరు ఉపాధ్యాయులు డయల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం దీంతో స్థానిక ఎస్సై వడ్డే సందీప్ సమగ్ర విచారణ చేపట్టి విలేకరులమంటూ బెదిరించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఆదివాసి సంఘం

ఖానాపూర్ మర్చి 04, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నాగర్ గ్రామానికి చెందిన గట్టి ఎల్లయ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ గా 17 సంవత్సరాలు విజయ వంతంగా విధులు నిర్వహించి. ఈ నెల 31 వ తేదీన పదవి విరమణ చేస్తున్న డాక్టర్ గట్టి ఎల్లయ్య, ఎంఎ, ఎంఫిల్, పిఎచ్డి,అభినందనలు తెలియజేస్తున్నాము. ఆదివాసీలలో పిఎచ్డి పూర్తి చేసి ఉన్నత పదవిలో కొనసాగిన ఆయన అభినందనీయుడు.2007 జూన్ 14 వ తేదీన మొదటి సారి విధులలో కరీంనగర్ జిల్లా రీజినల్ కో ఆర్డినేషన్ సెంటర్ లో ఉద్యోగంలో చేరి 2010 వరకు అక్కడే కొనసాగారు. 16 ఏప్రిల్ 2011నుంచి2019 వరకు ఆదిలాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్యూనివర్సిటీ రీజినల్ కో ఆర్డినేషన్





సెంటర్ లోను 2019 ఆగస్టు నుంచి 2022ఆగస్టు 1వ తేదీ వరకు సిద్దిపేట లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ లోను 8 జూన్ 2022నుంచిహైదరాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలోను14నవంబర్ 2022 నుంచి జూబ్లీహిల్స్ లోని అంబెద్కర్ ఓపెన్యూనివర్సిటీ లెర్నింగ్ సర్వీస్ సెంటర్ లో 2024 మార్చి 31వరకు విధులు నిర్వహించారు.ఇక ముందు కూడ ఆయన జీవితం సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ శుభాశిస్సులు అందిస్తున్నాము.అని ఆదివాసి సంఘము వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోయ కుల సంగం దొర వట్టం పేరుమన్న వట్టం రాఘవులు గట్టి సారంగపని వజ్ర శ్రావణ్ ఈసం లక్ష్మినారాయణ చరప కాంతారావు వట్టం చిన్న బుచ్చయ్య ఇరుప లక్ష్మణ్ వట్టం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో

# మరమ్మతులు పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

### అమ్మ అదర్శ పాఠశాలల అమలుపై సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అయా పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, పనులు చేయించే విధానంపై గురువారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, డీఆర్డీఓ కౌసల్య దేవి లతో కలసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని. రెండేళ్ల పాటు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 645 పాఠశాలలు ఉండగా 602 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశారు.అమ్మ ఆదర్శ కమిటీ పేరిట జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతుల నివేదికను రూపొందించి వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో ఎల్ఈడి లైట్లు, ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవుల తరువాత విద్యార్థులు మళ్ళీ బడులకు వచ్చేసరికి పాఠశాలల్లో మార్పు





రావాలన్నారు.అమ్మ ఆద ర్శ పాఠశాల కమిటీలు 25వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించి మౌలిక పనులు మే 13 లోగా, మిగిలిన పనులు జూన్ మొదటి వారంలోగా 100 శాతం పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్ష కుపైగా పనులకు ఎంబుక్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ ద్వారా చెల్లించడం జరుగుతుందని, అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు, స్థానిక టైలర్ లకు కేటాయించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా విద్యార్థుల యూనిఫామ్ కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాలను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యంతో పాటు తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్స్ను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను పాఠశాలల పున ప్రారంభం అయ్యే నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పూర్తిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ఈడబ్ల్యూ ఐడీసీ ఈఈలు దేవేందర్, నరేందర్ రెడ్డి, పీఆర్ ఈఈ ఇజ్జగిరి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, జిడబ్ల్యూ ఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈ లు, ఎంఈఓ లు,మెప్మా డిపిఎం రేణుక, రమేష్ ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



## ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దు

### పరకాల సిఐ రవి రాజు

### పరకాల పోలీస్ స్టేషన్లో రౌడి షీటర్లకు కౌన్సిలింగ్

పరకాల, ఏప్రిల్ 04, సూర్య న్యూస్ : ఎన్నికల్లో సమయంలో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో కలిగి ఉండాలని పరకాల సిఐ రవి రాజు అన్నారు. గురువారం పరకాల పోలీస్ స్టేషన్ లో నడికూడ మండలంలో గల రౌడి షీటర్ల కు సిఐ రవిరాజు కౌన్సింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ రవిరాజు మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కావడంతో రౌడి షీటర్ల ను పోలీస్ స్టేషన్ కు పిలిచి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని , ఎలక్షన్ సమయం లో ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని సత్ప్రవర్తనతో కలిగి ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని సిఐ రవి రాజు తెలిపారు. సమావేశంలో ఎస్సై రమేష్ పాల్గొన్నారు



# ఎన్నికల వేళ అప్రమత్తతో విధులు నిర్వహించాలి



### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 4 ,మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందితో పాటు సెక్టార్ విభాగం ఎస్.ఐలతో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా బ్లూకోలట్స్ సిబ్బంది నిర్వహించిన విధులపై పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు వారికి అప్పగించిన విధులు నిర్వహిస్తున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు రావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూకోలట్స్ సిబ్బందిపై ఉందని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో నిజాయితో దర్యాప్తు చేసిన స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందజేయడం ద్వారా బాధితులకు తగు న్యాయం కలుగుతుందన్నారు.తద్వారా ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని, బ్లూకోలట్స్ సిబ్బంది తమ పరిధిలో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి ముందస్తు సమాచారం అధికారులకు చేరవేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించుకోవచ్చని, ముఖ్యంగా త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సిబ్బంది పనితీరుపై అధికారుల దృష్టి ఉంటుందని తెలియజేసారు. సమావేశంలో పరిపాలన అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

